Regd. No. H. 18

విడిప్రతి 0–30 పై.

శుక్రవారం 27–11–70

నిర్మల వక్కపొడి

ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్: 795 & 736

4 పైసల పొట్లాలకు బదులు, తిరుగా 3 పైసల పొట్లాలు ప్రవేశపెట్టాము. 50 పొట్లాల ప్యాకెట్ రూ. 1–25 మా ఖాతాదారులు గమనించ గోరుతాము.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

29–11–70 ఆదివారంనుండి

ఉదయం ఆటలో

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

Lady in Cement

రహస్య గజహంతకుడు

అపరాధ పరిశోధక

కలర్ చిత్రం.

# ఢిల్లీలో వి. బి. రాజుగారి ఎత్తుగడలు– ముఖ్యమంత్రిగారి విరుగుడులు!

## సిద్దిపేట ఓటమికి వెంగళరావు ప్రభృతులపై అసంతృప్తి

## మంత్రివర్గ విస్తరణ సంకల్పం విరమణ

(మా హైదరాబాదు విలేఖరి)

సిద్దిపేట అసెంబ్లీ ఎన్నిక ప్రభావం అనుకున్న దానికంటే అత్యధికంగానే కనిపిస్తున్నది. ఫలితం రావడమే తడవుగా వి.బి. రాజుగారు ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ ఎంత ఘోరంగా పరాజయం చెందిందో, బ్రహ్మానందరెడ్డిగారికి ఆయన ప్రభుత్వానికి తెలంగాణా ప్రజల విశ్వాసం ఎంతగా లోపించిందో ఆయన ప్రధానికి వివరించారు.

క్రితం పార్లమెంటు సమావేశంలో 250 మంది ఎంపీల సంతకాలతో ప్రధానికి ఆయనొక విజ్ఞాపన సమర్పింపచేశారు. అందులో ఇప్పటి రాష్ట్ర వ్యతిపత్తిని కాపాడుతూనే, ప్రాంతీయ సంఘానికి ఇతోధికాధికారాలివ్వాలని, దానికి ప్రత్యేకంగా సచివాలయ సౌకర్యం కల్పించాలని అందులో కోరారు.

ఆ విజ్ఞాపనలో కోరినట్టుగా, ప్రధాని పార్లమెంటు, రాష్ట్రప్రభుత్వానికి సంబంధం లేకుండా వ్యవహరించి చర్యతీసుకోవాలని వి. బి. రాజుగారు ప్రధానికి తెలిపారు. ఆమెపై వత్తిడి తెచ్చేటందుకై, తెలంగాణా ఎంపీలు కొమ్మండుగురు చేత మరొక విజ్ఞాపనను ప్రధానికి సమర్పించారు. ఈ కొమ్మండుగురుకూడా తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచే విధంగా తగు చర్యలు సత్వరంగా కేంద్రం తీసుకొనక పోయినట్లయితే, సిద్దిపేట ఎన్నిక ఫలితం దృష్ట్యా తాము మళ్లీ స్వగ్రామాలకు జిల్లాలకు వెళ్లి రాజకీయంగా మనజాలమనికూడా పేర్కొన్నారు.

వి. బి. రాజుగారు ప్రారంభించిన ఈ కొత్త ఎత్తుగడలు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వానికి కొత్తముప్పును తెచ్చిపెట్టిందనడంలో సందేహంలేదు. ఢిల్లీలో ఆయన కార్యకలాపాలు ప్రమాదానికి దారితీసేట్టు ఉన్నాయని మామిడిపూడి ఆనందం, కె. వి. రఘునాథరెడ్డిగార్లు తెలియచేసిన వెంటనే ఆర్థికమంత్రి విజయభాస్కరరెడ్డి, విద్యామంత్రి పి. వి. నరసింహారావు, ప్రాంతీయ సంఘాధ్యక్షుడు జె. చొక్కారావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నరసారెడ్డిగార్లను ముఖ్యమంత్రి ఢిల్లీ పంపించారు.

వీరు ప్రధానిని కలుసుకొని, సిద్దిపేట ఎన్నిక ఫలితంతో అనవసరంగా ప్రభావితం కానక్కరలేదని, ప్రాంతీయ సంఘానికి అదనపు అధికారాలు అక్కరలేదని, సిద్దిపేటలో కాంగ్రెస్ ఓడిపోయిందంటే, అందుకు కాంగ్రెసువాదులు, ప్రధాని అనుయాయులు అనవారే (అంటే వి. బి. రాజు?) కారకులనీ, పార్టీ సభ్యులైనవారిని పార్టీ విధానానికి ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉండేట్టు చూడమనీ, వీరు ప్రధానిని కోరారు.

నిజానికి ముఖ్యమంత్రినే ఢిల్లీకి రమ్మని ప్రధాని ఆహ్వానించారనీ, కాని తన సహచరులైన ఇతర్లను ముఖ్యమంత్రి పంపించారనీ తెలుస్తున్నది.

అభిజ్ఞులైనవారికి తెలంగాణాకంటేకూడా మహత్తరమైన విషయం – ప్రస్తుతం ఢిల్లీ, హైదరాబాదు నగరాలలో తెలంగాణా



ఢిల్లీలో ముఖ్యమంత్రికి పెద్ద తలనొప్పిగా తయారైన శ్రీ వి. బి. రాజు

పేరిట జరుగుతున్న ఈ ఎత్తు పైఎత్తుల వెనుక వున్నదని కనిపిస్తున్నది.

ప్రధానమంత్రికి తెలంగాణాలో కాంగ్రెస్ అపజయం ఏ మాత్రం ఇష్టంకాదని వేరే చెప్పనక్కరలేదు. బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో ఇద్దరు కాంగ్రెస్ వాదులు తెలంగాణాలో జరిగిన రెండు ఉపఎన్నికల్లోను ఓడిపోయారు. (ఆంధ్ర జిల్లాలలో మాత్రం గెలిచారు) అలాంటప్పుడు తెలంగాణా విషయంలో బ్రహ్మానందరెడ్డిగారిని నమ్ముకొనడంలో అర్థంలేదని ప్రధాని భావించడంలో ఆశ్చర్యంలేదు.

కాని బ్రహ్మానందరెడ్డిగారు కాదన్నా కేంద్రమే తెలంగాణా విషయంలో ఏమైనా చర్యలు తీసుకునేట్టయితే, బ్రహ్మానందరెడ్డిగారు, ప్రధాని అనుచరవర్గంలో వుండడమో వుండకపోవడమో తేల్చుకొనవలసి వుంటుంది. లేకపోతే, ఆయన రాజకీయంగా బలహీనపడక తప్పదు.

ఏనాటికైనా బ్రహ్మానందరెడ్డిగారిని బలహీన పరచడమనేది వి. బి. రాజుగారి ఆశయం. ఇది ప్రధానికికూడా అంగీకారయోగ్యం కనుకనే వి. బి. రాజుగారు సిద్దిపేటలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థిని గెలిపించేటందుకు దీక్షతో పనిచేసి కృతకృత్యులయ్యారని ఇక్కడి రాజకీయ వర్గాల భావన. నిజానికి సిద్దిపేట ఎన్నిక రాజుగారి వ్యవస్థాపటిమకు, కార్యదీక్షకు నిదర్శనమని ప్రజాసమితివారు, ముఖ్యమంత్రి వర్గీయులు ఒప్పుకుంటున్న విషయమే.

ఇది ఇలావుండగా, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలుకూడా అంత సంతృప్తికరంగా లేవు. సిద్దిపేటలో పార్టీ అభ్యర్థి ఓటమి, ఘోర పరాజయానికి కారణం, కాంగ్రెస్ ఎన్నికల వుద్యమానికి బాధ్యత తీసుకున్న హోం మంత్రి జలగం వెంగళరావు, జె. చొక్కారావుగార్లదేనని, వారు శ్రద్ధతో పనిచేయక తమ నాయకత్వానికి తీరనిహాని చేశారనీ, వారిద్దరిపైన ముఖ్యమంత్రికి చాలా ఆగ్రహంగా వుందనీ, ఈ విషయాన్ని ఆయన నరసారెడ్డిగారికి తెలియజేశారనీ, ఇక్కడ తెలుస్తున్నది.

ఈ అన్ని కారణాలవల్ల ముఖ్యమంత్రి మంత్రివర్గ విస్తరణా సంకల్పాన్ని వదిలేశారు.



ఎన్ని ఎన్నికలు పోయినా ప్రత్యేక తెలంగాణాకు లొంగుబాటుకాని ముఖ్యమంత్రి

★

ద్వారక

(చంద్రభవన్ ప్రక్కన)

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు,

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

అన్నియు క్రొత్త క్రొత్త వుత్సాహకరమైన రకములు తెచ్చియున్నాము.

మిల్లు, గవర్నమెంటు, నిర్ణయించిన ధరలే. తాము విచ్చేసి చూడండి.

మళ్లీ సిలోన్ యాత్ర

మా ట్రావెల్స్ సర్వీస్ ఆధ్వర్యంలో జూలైలో మొదటి సిలోన్‌యాత్ర దిగ్విజయవదంగా ముగిసింది. మళ్లీ ఆగస్టు 19న ఎక్స్‌పో యాత్ర సుప్రదంగా ముగిసింది. మళ్లీ ఫిబ్రవరిలో సిలోన్ – సింగపూరు యాత్ర వుంటుంది. 10 రోజుల ట్రిప్పు, పోయేటప్పుడు స్టీమరు వచ్చేటప్పుడు విమానం. సైట్‌సీయింగ్‌తోకల్సి పాస్‌పోర్టు వగైరా అన్నిఖర్చులు రు. 500 లు. రు. 50 లు. అడ్వాన్సుపంపి మీ సీట్లు రిజర్వుచేసుకోండి.

సింగపూర్ యాత్ర

సింగపూర్, హాంకాంగ్, మలేషియా, కౌలాలంపూర్ వగైరా ఆసియా ప్రధాన నగరాలయాత్ర 15 రోజులు. మొత్తం విమానఖర్చులు, లాడ్జింగ్, సైట్ సీయింగు ఖర్చులంతాకల్సి రూ. 3500 లు.

భారత్ త్రీ వే ట్రావెల్స్,

10/134 సంతపేట, నెల్లూరు-1.

61-బి, ఉస్మాన్‌రోడ్డు, మద్రాసు-17.

